ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 316 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 22 ఫిబ్రవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ఓడితే ముక్కు నేలకు రాస్తా



**కేసీఆర్, కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి సవాల్**

**నారాయణపేటలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ**

**గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని ఆవేదన**

**పదేళ్ల పాలనపై కేసీఆర్, కిషన్‌రెడ్డి చర్చకు సిద్ధమా? అంటూ సవాల్**

**నారాయణపేట, ఫిబ్రవరి 21 (ప్రభాత ఉదయం):** పదేళ్ల బీఆర్ఎస్ పాలన ..11 ఏళ్లు మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్దమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు.చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు..మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాద్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను

..మిగతా 2లో




## కృష్ణాజలాల వివాదంపై బీఆర్ఎస్ నేతల విమర్శలు

**నీళ్ల దోపిడీపై కేంద్రాన్ని, చంద్రబాబును నిలదీయండి**

**తెలంగాణకు ద్రోహం చేసిందే మీరంతా: జగదీష్ రెడ్డి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ప్రభాత ఉదయం):** నీటి దోపిడీ బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేయడం మానేసి కేంద్రం, చంద్రబాబును ప్రశ్నించాలని కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు ఏమైనా ద్రోహం జరిగిందంటే దానికి కాంగ్రెస్ పార్టీ, బీజేపీ,చంద్రబాబు నాయుడు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి బాధ్యులని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ దాచిపెట్టుకున్న కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుకెళ్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. ఏపీ నీటి దోపిడీతో తెలంగాణలో సాగు, తాగు నీళ్లకు కటకట ఏర్పడే పరిస్థితి ఉందని చెప్పారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. నీళ్లలో నిప్పులు పుట్టించి ఉద్యమం నడిపిన పార్టీ తమదన్నారు. తెలంగాణపై అన్ని విషయాల్లో పరిశోధించిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. నీటి వాటాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస సోయి లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్, బొల్ల మల్లయ్య యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతున్నదని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇచ్చారన్నారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించి ఏపీ నీళ్లు తీసుకెళ్తున్నదని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మన

..మిగతా 2లో

## ఎల్లమ్మ తల్లికి పట్టువస్త్రాలు



**వికారాబాద్, హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ప్రభాత ఉదయం):** వికారాబాద్ జిల్లా పోలేపల్లిలో రేణుక ఎల్లమ్మ తల్లిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి చేరుకుని రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు రేవంత్‌రెడ్డికి అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. సీఎం వెంట మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం




**పోటీ నుంచి తప్పుకున్న బీఆర్ఎస్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ప్రభాత ఉదయం):** జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. బలం లేకపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను

..మిగతా 2లో

**కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ**

## వాయిదా

**ఏపీ హాజరుకాక పోవడంతో నిర్ణయం**




**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ప్రభాత ఉదయం):** కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమ వారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం

..మిగతా 2లో

## తాజ్ బంజారా హోటల్ సీజ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన తాజ్ బంజారా హోటల్‌కు జీహెచ్ఎంసీ అధికారుల షాక్ ఇచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్ తాజ్ బంజారా హోటల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఈ మేరకు అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు ఇచ్చినా హోటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హోటల్‌ను సీజ్ చేశారు. మొత్తం రూ. కోటి 47 లక్షల టాక్స్ పెండింగ్ ఉందని, పన్ను చెల్లించాలని.. జీహెచ్ఎంసీ అధికారులు 5 సార్లు నోటీసులు ఇచ్చిన హోటల్ యాజమాన్యం స్పందించక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హోటల్ నిర్వాహకులు జీహెచ్ఎంసీకి పన్ను బకాయలు చెల్లించలేదు. దీనిపై పలుమార్లు నోటీసులు ఇచ్చారు. అయినా

..మిగతా 2లో






## రుణమాఫీపై రేవంత్ కట్టుకథలు

**గాంధీభవన్ దాకా వచ్చిన వారు మీ ఇంటికీ వస్తారు**

**ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ప్రభాత ఉదయం):** అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు

..మిగతా 2లో




## కృష్ణాజలాల వివాదంపై బీఆర్ఎస్ నేతల విమర్శలు

మొదటి పేజీ తరువాయి...

హక్కుగా ఉన్న 123 టీఎంసీల గురించి మాట్లాడాలన్నారు. నీటి విషయంలో మంత్రులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ చెత్త మాటలు మాట్లాడారు. ఉత్తమ్‌వి ఉత్తరకుమార మాటలు. రాష్ట్రానికి పొంచి ఉన్న ప్రమాదం గురించి మాట్లాడితే కాంగ్రెస్ నేతలు రాజకీయాలు మాట్లాడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణలోనూ అన్యాయం చేసింది కాంగ్రెస్, బీజేపీలే. తెలంగాణకు సరైన నీటి వాటా దక్కకపోవడానికి చంద్రబాబు, రేవంత్ రెడ్డి, కాంగ్రెస్, బీజేపీలే కారణం. ఉత్తమ్ కుమార్ ఎవరో రాసిచ్చింది చదివారు. రేవంత్ రెడ్డి తిట్లతో సీఎం అయ్యారు. తాను కూడా అదే భాషతో మాట్లాడితే ముఖ్యమంత్రి అవుతానని ఉత్తమ్ అనుకుంటున్నారేమో.పదేండ్ల కేసీఆర్ పాలనలోసాగు తాగు నీళ్లకు ఎలాంటి కష్టం రాలేదు. రేవంత్ రెడ్డి మాట్లాడిన చెత్తనే కేసీఆర్ మీద ఉత్తమ్ మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడాల్సింది కేంద్రం మీద. పక్క రాష్ట్రం చంద్రబాబు మీద, ఏపీలో ప్రాజెక్టుల మీద. ప్రాజెక్టుల విషయంలో జగన్, చంద్రబాబు ఒకే వైఖరితో ఉన్నారు. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారు. పోతిరెడ్డిపాడు ను వ్యతిరేకించి ఆనాడు మా పార్టీ వైఎస్ కేబినెట్ నుంచి బయటకు వచ్చింది. మాట్లాడుకుంటే తెలంగాణకు కాంగ్రెస్ చేసిన ద్రోహ చరిత్ర చాలా ఉంది. కృష్ణా జలాల్లో 50 శాతం వాటా కోసం ప్రయత్నిస్తున్నామని ఉత్తమ్ అంటున్నారు. ముందు ఉన్న పంటలను కాపాడటంపై దృష్టి పెట్టాలి. మోదీకి, చంద్రబాబుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి భయపడుతున్నారు. జగన్ సీఎంగా రాష్ట్రానికి వస్తే గౌరవించుకోవద్దా. మీరు చంద్రబాబు దగ్గరికి క్యూ కట్టలేదా. మాట్లాడటానికి సిగ్గు ఉండాలి. కాంగ్రెస్ అవినీతి గురించి మాట్లాడుకుంటే అవినీతి అనే పదమే సిగ్గుపడుతుంది. ప్రతి దాంట్లో కమిషన్ అడుగుతున్న కాంగ్రెస్ నేతలా కేసీఆర్ గురించి మాట్లాడేది. మంత్రుల అవినీతి సంపాదన చిట్టా మా దగ్గర ఉంది. ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల దగ్గర మంత్రులు కమిషన్ తీసుకుంటున్నారు. పంటలను కాపాడుకోవడానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేందుకు మనకు దక్కాల్సిన కృష్ణా జలాలు దక్కాలి. దీనికోసం బీఆర్ఎస్ ఎంతకైనా తెగిస్తుంది. మంత్రులు కృష్ణా జలాలపై సోయి లేకుండా సొల్లు పురాణం చెబుతున్నారు. కాళేశ్వరాన్ని ఎండబెట్టారు కాబట్టే గతంలో మాదిరిగా సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు నీళ్లు రావడం లేదు. కేసీఆర్‌ను తిట్టడం బంద్ చేసి కృష్ణా జలాల వాటాను సాధించు కోవడం మీద మంత్రులు ద్రుష్టి పెట్టాలి. మా హయాంలో పదిహేడు పంట సీజన్లకు నీళ్లిచ్చాం. కేసీఆర్ హయంలో ఏపీకి నీళ్లు అక్రమంగా తరలిస్తే ఇన్ని పంటలు పండటం సాధ్యమా?అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పెరిగిన పంట విస్తీర్ణం, పంట ఉత్పత్తికి సాగునీళ్ల సక్రమ వాడకమే కారణం. సర్పంచ్‌కు కూడా సమాధానం చెప్పలేని స్థాయి కాంగ్రెస్ నేతలది. వీళ్లా కేసీఆర్ గురించి మాట్లాడేది. ఇప్పటికైనా సోయి తెచ్చుకుని సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. అసలు నీళ్లను ఎట్లా కొలుస్తారో కాంగ్రెస్ నేతలకు తెలుసా. ఉద్యమం నుంచే టీఎంసీల గురించి తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అవగాహన కల్పించారు. కేసీఆర్‌ను విమర్శించడానికి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి సిగ్గుండాలి. కేంద్ర మంత్రులుగా ఉన్న వారికే కేఆర్ఎంబీ అధికారులతో మాట్లాడి తెలంగాణకు రావల్సిన నీళ్లు సాధించడం చేతకాదా అని జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు.

## కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

మొదటి పేజీ తరువాయి...

అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడింది. అయితే కృష్ణా, గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించిన విషయం తెలసిందే. 666 టీఎంసీలకు గాను ఏపీ ఇప్పటికే 657 టీఎంసీలను వినియోగించుకున్నదని, తెలంగాణకు 343 టీఎంసీలకు గాను 220 టీఎంసీలు మాత్రమే వినియోగించుకోవడం ప్రభుత్వ అసమర్థతేనని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరిచి రైతుల పంటలు కాపాడలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదలను వెంటనే బంద్ చేయించాలని డిమాండ్ చేశారు.

## రుణమాఫీపై రేవంత్ కట్టుకథలు

మొదటి పేజీ తరువాయి...



స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు. ఈరోజు గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తరు. ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించు. ఏడు పదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు. అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఓడితే ముక్కు నేలకు రాస్తా

మొదటి పేజీ తరువాయి...



పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నెటెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో ౹క్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాదని సీఎం అన్నారు. ఇకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేస్తానన్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో మెడికల్ కాలేజీ,హాస్టల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..70 ఏండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా వ్యక్తికి సీఎం అయ్యే అవకాశం వచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం చేయాల్సినవన్నీ చేస్తా. నా జిల్లా అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్ల రూపాయలైనా రాష్ట్ర బడ్జెట్లో కేటాయిస్తా. జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా. ఇక్కడి మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని అదేశిస్తున్నా అని రేవంత్ అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పర్ణికా ఓ డాక్టర్ కావడం ఇక్కడి మెడికోల అదృష్టమన్నారు. మీ అవసరాలు ఎంఎల్ఏ కు చెప్పాల్సిన పనిలేదు. ఈ వృత్తి ఓ మానవీయ దృక్పథంతో చేయాల్సిన పని. ఇక్కడి పారా మెడికల్ సిబ్బందికి మిడిల్ ఈస్ట్ లో చాలా డిమాండ్ ఉంది.. ఆ కోవలో కూడా మీ ఉపాధి కోసం ప్రభుత్వం ఆలోచిస్తుంది. జీవితంలో ఇది చాలా కీలక సమయం.. మీరు వినియోగించుకుని చదువులో రాణించాలి. పేదలకు నాణ్యమైన వైద్యంఅందాలి. మారుమూల గ్రామాల పేదలకు వైద్య సేవలందిస్తాం. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా గొప్ప డాక్టర్లు కాలేరు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని అంబేద్కర్ చెప్పారు. మెడికల్ కాలేజీలకు నిధుల లోటు రానివ్వం అని రేవంత్ అన్నారు.

## భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలి

### హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్, హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం):** మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో భారాస అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రాజలింగ మూర్తి ఫిర్యాదు మేరకు భూపాలపల్లి కోర్టు విచారణకు స్వీకరించి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా కేసీఆర్, హరీశ్‌రావు తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ జిల్లా కోర్టుకు విచారణార్హత లేకున్నా ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు. భూపాలపల్లి జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన రాజలింగమూర్తి మృతి చెందినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మీడియా ద్వారా తనకు ఈ విషయం తెలిసిందని న్యాయమూర్తి చెప్పారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతిచెందితే ఈ పిటిషన్‌పై ఎలా విచారణ చేపడతామని ప్రశ్నించారు. ఫిర్యాదుదారు మృతి చెందినా విచారణ కొనసాగించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. ఈ మేరకు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. వాదనలు వినిపించేందుకు గడువు ఇవ్వాలని కోరారు. అనంతరం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



### నియోజకవర్గానికో పెట్రోల్ బంక్ కేటాయిస్తా
### ఏటా రెండు చీరలు పంపిణీ చేస్తాం
### నారాయణపేట జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**నారాయణపేట, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం):** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆలోచనగా చెప్పారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. నారాయణపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్‌ను రేవంత్ ప్రారంభించారు. మహిళలో ముఖాముఖీ మాట్లాడిన రేవంత్.. కోటి మంది మహిళలను మహిళా సంఘాల్లో చేర్చుతామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తిలో 67 లక్షల మంది ఉన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. 1000 మెగావాట్ల సోలార్ పవర్ ను మహిళా సంఘాలకు అప్పగించాం. మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం. శిల్పారామం పక్కనే పెద్ద వ్యాపార కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత ఎదగాలి. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలె. 1000 కోట్లతో మహిళా సమాఖ్య సభ్యులకు చీరలు ఇస్తాం. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే ఏడాదిలో రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. గత ప్రభుత్వం మామూలు చీరలు ఇచ్చేది..మేం నాణ్యమైన చీరలు ఇస్తాం అని రేవంత్ అన్నారు. రాష్ట్ర,కేంద్రం ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండాలి. ఎన్నికలప్పుడే రాజకీయాలు..మిగతా టైంలో అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక్కమహిళా సమాఖ్యకు పెట్రోల్ బంక్ ఇస్తాం అన్నారు. కోటి మంది మహిళలతో ఓఆర్ఆర్ దగ్గర భారీ ప్రదర్శన చేద్దాం రండి అని రేవంత్ పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఏడాదికి రెండు చీరలు అందజేస్తామని ప్రకటించారు. నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా అప్పక్‌పల్లెలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను సీఎం ప్రారంభించారు. అనంతరం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమాఖ్యలో మొత్తం 67లక్షల మంది ఉన్నారు. ఈ సభ్యులకు ఇకపై రూ. 1000 కోట్ల ఖర్చుతో ఏడాదికి రెండు మంచి చీరలు ఇస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. శిల్పారామం వద్ద మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఏర్పాట్లు చేశాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటును మహిళలు నిర్వహించబోతున్నారు. తొలుత ప్రతి జిల్లాలో ఒక చోట ప్రభుత్వ భూముల్లో మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తాం. ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కటైనా ఉండేలా చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో స్కూళ్ల నిర్వహణ బాగుండేలా మహిళలు చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయులు లేకపోయినా, వసతులు సరిగా లేకపోయినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లండి. నిధులు నేనిస్తా.. నిర్వహణ మీ చేతుల్లో ఉంటుంది. నిధులు ఇచ్చినా నిర్వహణ బాగాలేకపోతే ప్రయోజనం ఉండదు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహిస్తున్నామో బడి కూడా అలాగే నిర్వహించాలని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి, జూపల్లి, సీతక్క, దామోదర రాజనర్సింహ, సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.



## తాజ్ బంజారా హోటల్ సీజ్

మొదటి పేజీ తరువాయి...

హోటల్ నిర్వాహకుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పరిస్థితి గమనించిన జీహెచ్‌ఎంసీ అధికారులు శుక్రవారం ఉదయం హోటల్‌ను సీజ్ చేశారు. హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన.. నిత్యం బిజీగా ఉండే తాజ్ బంజారా హోటల్‌కు సెలబ్రెటీలు ఎక్కువగా వస్తుంటారు. క్రికెటర్లు ఎప్పుడు వచ్చినా ఈ హోటల్‌లో బస చేస్తుంటారు. అలాగే దేశంలోని కీలక రాజకీయనేతలు హైదరాబాద్ వచ్చినప్పుడు ఇక్కడే స్టే చేస్తారు. పార్టీ సమావేశాలకు అనుకూలంగా ఉండడంతో ఎక్కువ మంది ఈ హోటల్ వైపు మొగ్గుచూపుతారు. అటాంటి హోటల్ సీజ్ కావడం గమనార్హం..

## జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం

మొదటి పేజీ తరువాయి...

17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు.గతంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా....అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించుకున్నారు. జీహెచ్‌ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్‌ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూనే ఉంది. ఈ సారి కూడా సంఖ్యాబలం లేకపోవడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు తప్పుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా కేసుల పరిష్కారం



శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్‌ల ప్రదానం

బుద్వేల్, ఫిబ్రవరి21(ప్రభాత ఉదయం): కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా డబ్బులు, సమయం వృదా చేసుకోకుండ కేసులను పరిష్కరించుకోవచ్చని రంగారెడ్డి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జీ, తెంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అధారిటీ మెంబర్ సెక్రటరీ సీహెచ్ పంచాక్షరి అన్నారు. అత్తాపూర్ వాసుదేవరెడ్డినగర్ కాలనీలో నూతనంగా నాంపల్లి శ్రీకాంత్, శంకర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను శుక్రవారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆద్వర్యంలో మీడియేషన్ సెంటర్ ను అత్తాపూర్ లో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు వివిధ సమస్యలను ఇక్కడ పరిష్కరించుకోవడానికి సులభంగా ఉంటుందన్నారు. హై కోర్టు న్యాయమూర్తి ఆద్వర్యంలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ లో అనుసరించాల్సిన విధి విధానాలపై మూడు రోజుల పాటు శిక్షణ పొందిన 15 మందికి పరిపికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఏఓ సీనియర్ జడ్జి కళార్చన, రంగారెడ్డి జిల్లా డీఎల్ఎస్ సెక్రటరీ, సీనియర్ సీవిల్ జడ్జి శ్రీదేవి. అత్తాపూర్ పోలీసులు పాల్గొన్నారు.



సెమినార్‌లో ప్రసంగిస్తున్న డాక్టర్ సుధా నారాయణన్

# జీవనోపాధి నైపుణ్యాభివృద్ధితోనే సాధ్యం

**ఎన్ఐఆర్ డి అండ్ పిఆర్‌లో జరిగిన సెమినార్‌లో ఐఎఫ్ పిఆర్ రీసెర్చ్ ఫెలో డాక్టర్ సుధా నారాయణన్.**

**సమన్వయకర్తలుగా వ్యవహరించిన డాక్టర్ సోనాల్ మోబర్ రాయ్, డాక్టర్ సి. ధీరజ్, డాక్టర్ దిగంబర్, ఎ. చిమన్కర్ తదితరులు.**

**ఆరు థీమ్ లను సమర్పించిన దేశవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు మరియు అభ్యాసకులు**

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21(ప్రభాత ఉదయం) జీవనోపాధికి నైపుణ్యాభివృద్ధి ఎంతో దోహదం చేస్తుందని ఐఎఫ్ పిఆర్ రీసెర్చ్ ఫెలో డాక్టర సుధా నారాయణన్ చెప్పారు. ప్రపంచం డిజిటలైజేషన్ వైపు పరుగులు పెడుతుందని ఆ దిశగా కావలసిన నిపుణతను విద్యావంతులు పెంపొందించుకోవాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం రాజేంద్రనగర్ లోని ఎన్ఐఆర్ డి అండ్ పిఆర్ లో ప్రారంభమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు, అవకాశాలు , సవాళ్లు అనే అంశపై రెండురోజుల సెమినార్ లో శుక్రవారం ఆమె కీలక ప్రసంగం చేశారు. డాక్టర్ నారాయణన్ మహాత్మాగాంధీ ఎన్ఆర్ఈ జిఎస్ మొక్క గత, వర్తమానం , భవిష్యత్తు గురించి వివరించారు. డాక్టర్ సి. ధీరజ్ ప్రతినిధులకు స్వాగతం పలికి సెమినార్ రూట్ మ్యాప్ వివరించారు. అలాగే ఎన్ఆర్ ఈ జిఎస్ అబ్స్ట్రాక్ట్ పుస్తకాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు. రెండు రోజుల పాటు కొనసాగే ఈ సెమినార్ ఎన్ఐఆర్ డి అండ్ పిఆర్ లోని వేతన ఉపాధి మరియు జీవనోపాధి కేంద్రం (సి డబ్ల్యూఈఎల్) చెందిన డాక్టర్ సోనాల్ మోబర్ రాయ్, డాక్టర్ సి. ధీరజ్, డాక్టర్ దిగంబర్. ఎ. చిమన్ కర్ సమన్వయకర్తలుగా వ్యవహిస్తున్నారు. సెమినార్ లో ఉపాధి అవకావాలు, ఎదురయ్య సవాళ్లతో పాటు జీవనోపాధి, వాతావరణ మార్పులు, డిజిటల్ పాలన, నైపుణ్యాభివృద్ధి , లింగ సమానత్వం, ఎస్ డిజి లపై చర్చించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు మరియు అభ్యాసకులు నైపుణ్యాభివృద్ధి, లింగ సమానత్వం మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు తో కూడిన ఆరు థీమ్ ల పరిశోధన పత్రాలను సమర్పించారు.



మాతృ భాష దినోత్సవంలో పాల్గొన్న చిన్నారులు

# బాబుల్ రెడ్డి నగర్‌లో మాతృభాష దినోత్సవం

బుద్వేల్, ఫిబ్రవరి21(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. నవ యువ యువజన సంఘం అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారత మాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, మాతృభాష మన సంస్కృతికి నాంది అని గుర్తు చేశారు. దానిని పరిరక్షించుకోవడం మనందరి భాధ్యత అన్నారు. చిన్నారులకు ప్రాధమిక స్థాయిలో మాతృభాషను అందిం చాలన్నారు. కార్యక్రమంలో నవ యువ యువజన సంఘం నాయకులు ఎర్వ కుమారస్వామీ, రమేశ్ రెడ్డి. అంగన్డీ టీచర్ అనిత, సంగీత, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి

## ముని్సపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యేసు రత్నం

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ ఏ.ఆర్.దేవరాజ్ భవన్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి మున్సిపల్ సంఘం జిల్లా నాయకులు మద్దిలేటి అధ్యక్షత వహించడం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె యేసు రత్నం హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా యేసు రత్నం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచక ఆరు సంవత్సరాలు అవుతుంది టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను పట్టించుకోకపోవడంతో ఎఐటియుసి ఆధ్వర్యంలో గత ప్రభుత్వాన్ని గద్దె దించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కి కార్మికులు అధికారం కట్టబెట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటుంది తప్ప మున్సిపల్ కార్మికులను పట్టించుకోవడం లేదని అన్నారు.కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. పర్మనెంట్ చేసేంతవరకు రాష్ట్రంలోనే మున్సిపల్ కార్మికులకు 26 వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి అమలు చేయకపోతే ఇంటీరియర్ రిలీఫ్ 4000 రూపాయలు ఇవ్వాలని మున్సిపల్ రాష్ట్ర మున్సిపల్ సంఘం డిమాండ్ చేస్తుంది అన్నారు.రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘ%శీ% ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీకు నాడు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి. కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి బస్తీలు రోజు రోజుకు పెరుగుతున్నాయి కాలనీలకు అనుగుణంగా కార్మికులను కూడా పెంచాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి ఇంట్లో వారికి ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలన్నారు. కార్మికులకు సంవత్సరానికి ఒక కిట్టు ఇస్తున్నారు. అవి దేనికి సరిపోవటం లేదు ఆరు నెలలకు ఒకసారి కిట్టు ఇవ్వాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచకుంటే డిసెంబర్ నెలలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం నాయకులు రంగా రెడ్డి జిల్లా మాజి అధ్యక్షులు పుస్తకాల నర్సింగ్ రావు,ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి ఎం.ఏ రియాజ్, రాజేంద్ర నగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్, సాయిలు, రాజు, శ్రీకాంత్, పుల్లగళ్ళ మల్లేష్, ఏ.పాండు గౌడ్, కుమార్, రంజిత్, అందాలు, లక్ష్మి, శాంతమ్మ, సబిత, రుబెల్, బుచ్చయ్య, నరసింహులు,తదితరులు పాల్గొన్నారు. %ఙ% డిమాండ్ చేస్తుంది అన్నారు.

రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘ%శీ% ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీకు నాడు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి. కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి బస్తీలు రోజు రోజుకు పెరుగుతున్నాయి కాలనీలకు అనుగుణంగా కార్మికులను కూడా పెంచాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి ఇంట్లో వారికి ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలన్నారు. కార్మికులకు సంవత్సరానికి ఒక కిట్టు ఇస్తున్నారు. అవి దేనికి సరిపోవటం లేదు ఆరు నెలలకు ఒకసారి కిట్టు ఇవ్వాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచకుంటే డిసెంబర్ నెలలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం నాయకులు రంగా రెడ్డి జిల్లా మాజి అధ్యక్షులు పుస్తకాల నర్సింగ్ రావు,ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి ఎం.ఏ రియాజ్, రాజేంద్ర నగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్, సాయిలు, రాజు, శ్రీకాంత్, పుల్లగళ్ళ మల్లేష్, ఏ.పాండు గౌడ్, కుమార్, రంజిత్, అందాలు, లక్ష్మి, శాంతమ్మ, సబిత, రుబెల్, బుచ్చయ్య, నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.



హిమాయత్ సాగర్ సెక్షన్ లో విద్యుత్ మీటర్లను పరిశీలిస్తున్న డి ఈ రత్నాకర్ రావు

# ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తోంది: డి ఈ రత్నాకర్ రావు

**విద్యుత్ బిల్లుల బకాయిలు సకాలంలో చెల్లించాలి**

బండ్లగూడ, ఫిబ్రవరి 21(ప్రభాత ఉదయం) ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందిస్తుందని రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డి ఈ రత్నాకర్ రావు సూచించారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో అధికంగా విద్యుత్ బిల్లులు బకాయి ఉన్న మీటర్లను అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఈ రత్నాకర్ రావు మాట్లాడుతూ... విద్యుత్ వినియోగదారులు తమ బిల్లులను ప్రతినెల విధిగా చెల్లించి సంస్థకు తోడ్పాటునందించాలన్నారు. విద్యుత్తు బిల్లులు చెల్లించినట్లయితే సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవటానికి దోహదపడుతుందన్నారు. వేసవిలో విద్యుత్ సరఫరాల అంతరాయం లేకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళు తున్నామన్నారు. విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పనలో నిరంతరం అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. వినియోగదారులు తమ ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని చిత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటారన్నారు.

# పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాశ్



బుద్వేల్ ఫిబ్రవరి21(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా వరంగల్ జిల్లా హసన్ పర్తి కి చెందిన డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాష్ ను నియమిస్తు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పశు వైద్య విశ్వవిద్యాలయంలో వివిధ హెూదాలలో పనిచేసిన డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాశ్ 2024 అక్టోబరు 30వ తేదీన వెటర్నరీ వర్శిటీ రిజిస్ట్రార్ గా పనిచేస్తు పదవీ విరమణ పొందారు. డాక్టర్ జ్ఞాన ప్రకాశ్ 1989 లో ఉద్యోగం లో చేరారు. ఆయన 1998 వరకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ గా మహబూబ్ నగర్ లో గల లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్ లో పనిచేశారు. ఆ తర్వాత తిరుపతి. హైదరాబాద్ ప్రాంతాలలో ఆయన పనిచేశారు. డాక్టర్ జ్ఞాన ప్రకాశ్ 1994-2006 వరకు అసిస్టెం ట్ ప్రొఫెసర్ గా, 2007-08 వరకు అసోసియేట్ ప్రొఫెసర్ గా, 2009 - 21 వరకు ప్రొఫెసర్ గా పనిచేశారు. 2016-20 వరకు ఫుల్ ఆడిషనల్ చార్జ్ తో కుప్రోట్ లర్, 2019%-%21 వరకు పరిశోధనా సుచాలకులుగా, 2021-23 వరకు కంప్ట్రో లర్, 2023-24 లో రిజిస్ట్రార్ గా పనిచేసి 2024 ఆక్టోబరు 30న పదవీ విరమణ పొందారు. ఆయన 114 రీసెర్చ్ "పేపర్ లను పబ్లిష్ చేశారు. 2015 లో డాక్టర్ జ్ఞాన ప్రకాష్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెరిటోరియస్ టీచర్ అవార్డును అందజేసింది.

**హర్షం వ్యక్తం చేసిన ఉద్యోగ సంఘాల నాయకులు :**

డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాశ్ పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ గా నియమితులు కావడంతో వర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ షర్ఫుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ జ్ఞాన ప్రకాశ్ వెటర్నరీ యానివర్శిటీ వైస్ చాన్సలర్ కావడం సంతోషంగా ఉందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కె.ఉమా మహేశ్వరీరెడ్డి తెలిపారు.

# నేడు రాజేంద్రనగర్, మైలార్ దేవుపల్లి, శివరాంపల్లిలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఉప్పర్ పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వెంకటేశ్వర కాలనీ, ఎర్రబోడ, చైతన్య విలాస్ కాలనీ పరిసర ప్రాంతాలలో శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు, బుద్వేల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బుద్వేల్, జనచైతన్య, గ్రీన్ సిటీ, సాయి కృష్ణ కాలనీ, గోల్డెన్ హైట్స్ కాలనీ ప్రాంతాలలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు, ఎన్ ఐ ఆర్ డి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఎన్ఐఆర్డి, మాణిక్యమ్మ కాలనీ, బుద్వేల్, రాజేంద్రనగర్ కమాన్, బాసిద్ బాబా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు చింతల్ మెట్, బషీద్ బాబా నగర్, అక్బర్ హిల్, డైరీ ఫారం, గాంధీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గాంధీనగర్, రాజేంద్రనగర్ ఎక్స్ రోడ్, హిమాయత్ సాగర్ రోడ్డు, ఫోర్ట్ వ్యూ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు పోర్ట్ వ్యూ కాలనీ, హ్యాపీ హెూమ్స్ కాలనీ, అశోక్ విహార్ కాలనీ, బర్మా రెడ్డికి కమాన్, పరమారెడ్డి హిల్స్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయం ఉ ఒటుందని అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.


**మైలార్దేవ్ పల్లి లో...**

మైలార్ దేవ్ పల్లి సెక్షన్ పరిధిలోని పరిధిలో గల అబ్దుల్లా కాలనీ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సుభాన్ కాలనీ ఫేస్ -1,2, మిలాన్ కాలనీ, రెహమత్ కాలనీ పార్ట్, దస్తగిరి నగర్, ఆశమాబాద్, రాజీవ్ గాంధీ నగర్, పటేల్ నగర్ ,రెహమత్ కాలనీ, అబ్దుల్లా కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

శివరాంపల్లి లో... శివరాంపల్లి విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన శివరాంపల్లి, నేషనల్ పోలీస్ అకాడమీ కాలనీ, వికర్ సెక్షన్ కాలనీ, మణికంఠ కాలనీ, రెడ్డి కాలనీ ప్రాంతాలలో శనివారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, భరత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీదేవి కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, ఖాద్రి హిల్స్, చింతల్ మెట్ పీటర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి 1:30 వరకు వాదేయి సులేమాన్ నగర్, అక్బర్ హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21 (ప్రభాత ఉదయం) మైలార్దేవుపల్లి ఫీడర్ పరిధిలో చేపట్టనున్న పనుల కారణంగా ఈ నెల 22న ఉదయం 11:30 గంటల నుంచి 12 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని మైలార్దేవుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. సుబాన్ కాలనీ పేస్-1, పేస్-2, మిలాన్ కాలనీ, రహ్మత్ కాలనీ, దస్తగిరినగర్, హషమాబాద్, రాజీవ్ గాంధీ నగర్, పటేల్ నగర్, రహమత్ కాలనీ, అబ్దుల్లా కాలనీ లలో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.





విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన ఎస్ఐ శ్రీనివాసరావు

## అయిజ మండలం ఉప్పల గ్రామంలోని స్కూల్ పిల్లలకు సైకిల్లు పంపిణీ చేసిన అయిజ ఎస్సై శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఉప్పల గ్రామంలో ఈరోజు జడ్. పి. హెచ్. ఎస్ స్కూల్ లో సిందనూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మూలగుండం రామకృష్ణ అయ్య.ఉప్పల క్యాంపు నుండి ఉప్పల గ్రామానికి రోజు స్కూల్ కి నడుచుకుంటూ వెళుతున్న స్కూలు పిల్లలను చూసి మానవతా దృకృథంతో 16 మందికి స్కూల్ పిల్లలకు సైకిల్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అయిజ ఎస్సై శ్రీనివాస రావు, అయిజ మండలం ఎంఈఓ %ణ%.రాములు,ఉప్పల్ జిహెచ్ఎంసి హెడ్మాస్టర్ బలరాం, సిందనూరు మాజీ సర్పంచ్ నరసింహులు,సత్య రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,భీమన్న,అంజన్న వెంకటేశు బాబు,ఏక్లాస్ పురం మాజీ సర్పంచ్ ఆంజనేయులు,ఉప్పల మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్,మరియు లక్ష్మన్న,తిమ్మారెడ్డి,మాజీ ఎంపిటిసి కర్రన్న,మాజీ ఎంపిటిసి కృపానందం, ముఖ్య లాల్ గౌడు,మహేష్, నరసిములు,వీరబాబు,పాల్గొన్నారు.




## క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

కొత్తకోట, ఫిబ్రవరి 21(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఐపీఎల్ కొత్తకోట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మాజీ ఎమ్మెల్యే రవీందర్ నాథ్ రెడ్డి , తదితర నాయకులతో కలిసి బహుమతులు (క్రికెట్ కప్) లను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అందజేశారు అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... కొత్తకోట ప్రీమియర్ లీగ్‌ను విజయవంతంగా నిర్వహించిన.. నిర్వాహకులకు అభినం దనలు తెలియజేశారు, క్రీడాల్లో గెలుపోటాములు సహజమని, క్రీడాకారులు గెలుపోట ములను సమానంగా స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 364 కోట్ల రూపాయల నిధులను క్రీడా శాఖకు కేటాయించారని, ఉమ్మడి జిల్లాకు స్పోర్ట్స్ యూనివర్సిటీ, నియోజకవర్గంలో ఇండోర్ స్టేడియం నెలకొల్పలా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. గత ప్రభుత్వం క్రిడలను పూర్తిగా గాలికి వదిలేసిందని అన్నారు, క్రీడల్లో రాణిస్తే ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రజా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. విద్యార్థులు వ్యసనాలను బానిసలు కాకుండా విద్యతో పాటు క్రీడాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.



## ట్రంప్ ఆరోపణలపై కూపీ లాగుతున్న ప్రభుత్వం

### ఎన్నికల ఖర్చు వ్యవహారంపై దృష్టి సారించిన అధికారులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (ప్రభాత ఉదయం):** భారత్‌లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ రూ.182 కోట్ల నిధులను కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారయి. దీనిపై ప్రభుత్వం కూపీ లాగే పనిలో పడింది. ఈ వ్యవహారంపై తాజాగా భారత ప్రభుత్వం స్పందించింది. ఓటింగ్‌ను పెంచడం ద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు యూఎస్ఎయిడ్ ప్రయత్నించిందనే వార్తలు తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయని పేర్కొంది. దీనిపై సంబంధిత విభాగాలు దృష్టి సారించాయని వెల్లడించింది. యూఎస్ కార్యకలాపాలు, నిధులకు సంబంధించి అమెరికా ప్రభుత్వ యంత్రాంగం వెల్లడించిన సమాచారాన్ని చూశాం. అవి తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం ఆందోళనలకు దారితీశాయి. ఈ దశలో దీనిపై బహిరంగంగా మాట్లాడటం తొందరపాటే అవుతుంది. సంబంధిత అధికారులు ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం వచ్చిన తర్వాతే దీనిపై మరిన్ని వివరాలు వెల్లడిస్తాం' అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు.ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత వివిధ దేశాలకు అమెరికా చేసే సాయంపై పునఃసమీక్ష చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా యూఎస్ఎ యిడ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలో భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు యూఎస్ఎయిడ్ ఖర్చు చేసిందనే విషయాన్ని డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఆ దేశంలో మరెవర్నో గెలిపించేందుకు వారు (బైడెన్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ప్రయత్నించినట్లు అర్థమవుతోందన్న ఆయన.. ఈ విషయాన్ని భారత్‌కు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి: కలెక్టర్ సంతోష్

### అధికారులతో సమీక్ష సమావేశం



ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(ప్రభాత ఉదయం) జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు,రవాణా, వైద్య ఆరోగ్యం,విద్యుత్,పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ... మార్చి 5 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 14 పరీక్షా కేంద్రాల్లో 8,341 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 4,057, సెకండ్ ఇయర్ 4,284 మంది ఉన్నారన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు.స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి,ఇందుకోసం కస్టోడియన్ , డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో మెడికల్ ఆఫీసర్,ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు, డిఎస్పీ మొగలయ్య, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిద్దప్ప,విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు,ఆర్టీసీ అధికారి శ్రీనివాస రెడ్డి, విద్యా శాఖ శ్రీనివాస, పోస్టల్ అధికారి అయూబ్ ఖతీబ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984-85లో 10వ తరగతి చదివిన మిత్రుల కలయిక





చిన్న నాడు కలసి చదువుకున్న స్నేహితుడు వై శ్రీధర్ ను కలసిన మిత్రులు

బుద్వేల్, ఫిబ్రవరి 21(ప్రభాత ఉదయం): చెయ్యి ఫ్యాక్చర్‌తో బాధపడుతున్న రాజేంద్రనగర్ వాస్తవ్యులు, మాజీ కౌన్సిలర్, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యతిపతి శ్రీధర్ ను ఆయనతో పాటు చిన్ననాడు కలసి చదువుకున్న స్నేహితులు శుక్రవారం కలసి పరమార్శించారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984 - 85 వ విద్యా సంవత్సరంలో వీళ్ళందరూ కలసి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు. చదువుకున్న రోజుల్లో చేసిన పనులను గుర్తు చేసుకుంటూ కడుపుబ్బా నవ్వుకున్నారు. శ్రీధర్ నివాసంలో కలుసుకున్న వారిలో బండ్లగూడ కు చెందిన బి వేణుగోపాల్, ప్రేమావతి పేట్, భవాని కాలనీకి చెందిన ఎం శ్రీనివాస్ యాదవ్, బి ఆంజనేయులు, బి శంకు స్వామి, రాజేంద్రనగర్ కు చెందిన ఎం . నాగ భూషణం, ఎం . రాంబాబు యాదవ్ , జి.చిమన్ లాల్, కె విజయ్ కుమార్, ఎ .భీమయ్య లు ఉన్నారు.

## మహాయుతి కూటమిలో విభేదాలు

### తన పపవరేంటో అందరికీ తెలుసు
### డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే కీలక వ్యాఖ్యలు



**ముంబై, ఫిబ్రవరి 21 (ప్రభాత ఉదయం):** మహారాష్ట్రలోని అధికార మహాయుతి కూటమిలో విభేదాలు తీవ్రమయ్యాయని ఊహాగానాలు వినిపిస్తున్న వేళ డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే కీలక వ్యాఖ్యలు చేశారు. తనను తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సమావేశాలకు ఇటీవల దూరంగా ఉంటున్న శిందే.. 2022లో ప్రభుత్వాన్ని పడగొట్టిన విషయాన్ని తాజాగా మరోసారి ప్రస్తావించారు. శిందే హయాంలో ఆమోదించిన ఓ ప్రాజెక్టును ఫడణవీస్ ప్రభుత్వం నిలిపివేసిన నేపథ్యంలో శివసేన నేత ఈ విధంగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది. నేను ఓ సాధారణ పార్టీ కార్యకర్తను. అంతేకాదు బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడిచిన వ్యక్తిని. ప్రతి ఒక్కరు దీన్ని అర్థం చేసుకోవాలి. 2022లో అందరూ నన్ను తేలిగ్గా తీసుకున్నప్పుడు.. నాడు అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని పడగొట్టానని మీడియా ముందు ఏక్‌నాథ్ శిందే పేర్కొన్నారు. అనంతరం విధానసభలో చేసిన మొదటి ప్రసంగంలో దేవేంద్ర ఫడణవీస్‌కు 200కంటే ఎక్కువ సీట్లు వస్తాయని చెప్పానని, 232 సీట్లు వచ్చాయన్నారు. అందుకే తనను తేలిగ్గా తీసుకోవద్దని, ఇది ఎవరిని ఉద్దేశించి చెబుతున్నానో వాళ్లు అర్థం చేసుకుంటారని అన్నారు.
మహారాష్ట్రలో భాజపా-శివసేన-ఎన్సీపీల మహాయుతి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా 132 స్థానాల్లో విజయం సాధించగా.. శివసేన 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అయితే, కూటమిలో విభేదాలు వచ్చాయంటూ కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి.ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సమావేశాలకు డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే హాజరుకావడం లేదని సమాచారం. శిందే వర్గం ఎమ్మెల్యేలకు భద్రతను తొలగించడంతోపాటు సచివాలయంలో వైద్య సహాయ కేంద్రాలను ఇద్దరు వేర్వేరుగా ఏర్పాటు చేసుకోవడం కూడా వీరిమధ్య మరింత దూరాన్ని పెంచినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై ఇటీవల స్పందించిన శిందే.. ముఖ్యమంత్రితో ఎటువంటి కోల్డ్ వార్ లేదని, అభివృద్ధిని అడ్డుకునే వారితోనే తన పోరాటమని చెప్పారు. తాజాగా తనను తేలిగ్గా తీసుకోవద్దంటూ ప్రత్యర్థులకు హెచ్చరికలు చేయడం గమనార్హం.

## మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన

### పవార్‌కు చేయి అందించి.. మంచినీళ్లు ఇచ్చిన మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (ప్రభాత ఉదయం):** దేశ రాజధాని దిల్లీలో జరుగుతున్న 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన జరిగింది. విజ్ఞాన్ భవన్ వేదికగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నడుమ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి మోదీ సాయం చేయడంతో పాటు, తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి పవార్‌కు అందించారు. దీంతో అక్కడున్న వారంతా చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. మరాఠి భాషకు కొన్ని నెలల క్రితం కేంద్రం శాస్త్రీయ భాష హోదా కల్పించింది. ఈ నేపథ్యంలో దాదాపు 71 ఏళ్ల తర్వాత దిల్లీ వేదికగా రెండోసారి ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. తొలిసారి జవహర్‌లాల్ నెహ్రూ దిల్లీలో మరాఠా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శరద్ పవార్.. మోదీని ప్రశంసించారు. కార్యక్రమానికి ఆహ్వానించినప్పుడు వెంటనే కాదనకుండా అంగీకరించారని తెలిపారు. మరాఠీకి ఉన్నత భాష హోదా ఇవ్వడంలో ప్రధాని మోదీ పాత్ర కీలకం అంటూ కొనియాడారు. తన ప్రసంగం ముగించుకుని వచ్చి కుర్చీలో కూర్చొనే క్రమంలో ఈ అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది.

## నేటి నుంచి నాలుగు రోజుల పాటు పశువైద్య విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజీ యూనివర్శిటీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్

బుద్వేల్, ఫిబ్రవరి21(ప్రభాత ఉదయం) : ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం 3వ ఇంటర్ కాలేజ్ యూనివర్శిటీ గేమ్స్, స్పోర్ట్స్ కల్చరల్, లిటరరీ మీట్ ను నిర్వహిస్తున్నట్లు వర్శిటీ డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ కె. సతీష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. పశువైద్య విశ్వవిద్యాలయంలోని వెటర్నరీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటారన్నారు. రాజేంద్రనగర్ లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608